❖When Muslims of India are getting land from government for building Haj Houses Urdu Ghars, Shadikhanas, Mazars and mosques and when the government is sending tens of thousands of Muslims to Mecca on their Haj pilgrimage subsidising to the extent of Rs.348 cr in 2005-06 and increasing amounts year after year thereafter. Should not Muslims in India tell the Muslim agitators in Kashmir that what they are doing will hurt Muslim interests in India? And that if the respect that Hindus show to Islam and its shrines in India, is not reciprocated in Kashmir, Islam will come into disrepute? Is this not the duty of the Muslim civil society? Their silence or just, giving a statement and doing nothing contrasts very loudly with Muslims agitation in regard to Shah Bano case, Khilafat Movement etc.

❖How humiliating, and shameless it is for the Prime Minister of India to telephone Yasin Asin Malik, the terrorist on hunger strike in Sri Nagar to enquire of this health and assure him justice, while just not bothering about Satish Punche who is also on hunger strike since ten days prior to Prime Minister's call to Malik? Does it not show that the 'secular' Prime Minister and his party are more solicitous and more accommodative and frightened by violence- prone secessionist Muslims rather than to loyal Hindu citizens of India?

❖The agitation of Hindus in Jammu has been peaceful. All the violence is on the part of police. The agitators in Kashmir Valley are not only violent; they are anti India and anti Hindu and pro Pakistan.

Here are their slogans:

"Pakistan Jindabad" They waved the Pakistan flags. "We will share the land with Hindus over our dead bodies".

❖It is significant to note that the Amarnath Shrine Board pays Rs 2 cr as rent for the land given on lease and for use of it just for two months during the period of yatra. The structures are prefabricated units which will be dismantled after the yatra and stored

somewhere and reinstalled for the period of the Yatra.

❖Communist "intellectuals" say that the weighty reason for cancelling land allotment is the fear of pollution. This is a falsehood indulged in by fellow-travelling above ground people's army 'intellectuals'. The land allotment was cleared by the J& K government's Department concerned with Environment Protection, the Forest, Law, and Home Departments. Besides, a few thousands of acres of forestland had been given for state and national high ways in Kashmir. Was then there no question of environmental pollution?

❖The Sri Amarnath Shrine Board is ***not an organisation of Hindus***. It was created by an act of the Jammu & Kashmir legislature, with the Governor as the ex-officio Chairman.

❖The agitation by a number of Islamist organizations known for their anti-Indian activities and actually participated in by the PDP (which claims to be 'secular' and nationalist) is essentially anti-India, anti-Hindu movement. Governments claiming to be 'secular' are terribly afraid of Islamists' sentiments, however, flimsy they are. In order to preserve peace. They want that Hindus must always agree to whatever Islamists say or ask for. If Hindus don't agree, they are communal according to 'secularists' and their parties and their governments sentiments of Hindus should be totally ignored. This position is anti-'secular' and anti-people and promotive of communal, divisive, secessionist, anti-national, anti Indian activities. **That is why every loyal patriotic citizen of India and their parties (who are true to secularism and India as 'secular' country) must condemn the action of the UPA government in permitting its appointee Governor and his government from withdrawing the allotment of the land on long lease to Sri Amarnath Shrine Board.** ⌫

## Sixty Years After Hyderabad Liberation

**Dr T H Chowdary**

On the termination of British rule in India, and lapse of Britain's paramountcy over Indian States on the $15^{th}$ of August 1947, 500 and odd Indian princes and Maharajas and Nawabs were free to accede to India or Pakistan or declare Independence. The Nawab of Bhopal tried to form a Federation of the "States" of the Princes and Nawabs as an entity Independent of India. Sardar Patel scotched all that fantasy and treachery. By appeal, persuasion and veiled threats, he integrated all but three states out of 565. Junagarh was ruled by a Muslim Nawab who acceded to Pakistan. The people revolted and the ruler, Shah Nawaz Bhutto ran away to Pakistan and Junagarh became part of India. The Nizam of Hyderabad wanted to be an Independent Islamic kingdom. The control of his government was taken over by fanatic Razakars, Islamist goondas led by Kasim Rizvi. The Nizam made a donation of Rs.10 cr (equivalent to Rs.10,000cr now) to Pakistan ***as its birthday gift.*** Advised and controlled by Rizvi and Laik Ali, his Prime Minister he did not accede either to India or to Pakistan. India nudged him to sign a Standstill Agreement to ensure that he would not treat with any foreign powers and not declare Independence but would take a little time to take the right decision, namely to accede to India after negotiations. But encouraged by Islamists, Pakistan and some foreign powers, he sent a delegation to the United Nations (21.08.1948) lodging a complaint against India's aggression on his "Kingdom". Within Hyderabad, the Razakars were looting and burning, molesting and carrying out forced

Conversions to terrorise people to submit to their will. and were perpetrating. They invited Moslems from all over India and

were settling them in Hyderabad to change the demography of the State. (Just as they now shelter ISI agents, Bangladesh Moslems and Pakistanis). Communists took to arms to establish a communist Telangana Republic. The Nizam lifted the ban on Communists in his State in 1948 (even as the neighbouring Madras Presidency banned the Communist Party as it was waging an armed struggle against the newly independent India, characterizing the Nehru government as a stooge of Anglo-American imperialism). The Nizam instructed his cadres to resist the Indian Army if Hyderabad was invaded"!. (Page 194, The Last Nizam by John Zubrzycki). Hindus of the Nizam's Hyderabad sent delegation after delegation to meet with the Prime Minister, Jawaharlal Nehru pleading for protection against Nizam and his Razakars. He would not be moved. Nehru was opting for "a policy of magnanimity (!) rather than oppression when considering how to treat the Nizam!. "held thata generous approach could strengthen the country for reducing communal tension and giving greater security to minorities'. He said, "It (his generosity) would undermine the policy which Pakistan continues to pursue against us and I think that it would improve our position in Kashmir (what a vain hope.-Ed). Abroad it would be a feather in our (his-Ed) cap. "(Page 204). While Nehru was day-dreaming and wanting to add feathers in his cap, it was Sardar Patel who was thinking of India and its people, not about Pakistan and foreign acclaim.

Quite a few Hyderabad delegations went to Sardar Patel. He heard them in anguished silence and assured them that proper action will be taken at proper time. Mountbatten, Nehru's friend and Counsellor was still the Governor General. Sardar Patel knew that Mountbatten and Nehru together would not allow India's intervention in Hyderabad. Mountbatten demitted his office on 21st June 1948 and Rajaji took over. By then Sardar has hatched his plan to march the Indian army into Hyderabad. Mohammed Ali Jinnah died on 11th September 1948, three days before Indian armies were to march. Commander in Chief of the Indian army was, a Briton, Claude Auchinlek. He pleaded with Sardar Patel that when Pakistan was in grief due to Jinnah's death and so were Indian Muslims, it would not be proper to march the army against the Muslim-ruled Hyderabad state. Sardar Patel dismissed his objections and directed him to carry out his orders. Syria, a Muslim country took up Nizam's case against India in the United Nations' Security Council. Before the Council could take up the complaint for discussion, Sardar Patel finished the Police Action on 17th September 1948, four days after it was began. His Exalted Highness, The Nizam of Hyderabad became His Exhausted Highness. He acceded to India and invited the Indian General J N Choudhury to take over. Sardar Patel cared not for Jawaharlal Nehru and his concern for the sentiments of Muslims of Pakistan and India and the "acclaim" of foreigners in preference to the security and integrity of India! [Jawaharlal Nehru did not allow Sardar Patel to deal with Jammu & Kashmir; he kept it for himself. He was also India's External Affairs Minister. While the Home Minister, Sardar Patel treated the accession of India's states as Indian matter, Nehru treated the Kashmir- matter as an External Affairs matter. While Sardar Patel scorched the UN intervention, Nehru voluntarily took the Kashmir matter to the United Nations; Nehru internationalised Kashmir. The pro-Pakistan, anti-India terrorists in Kashmir Valley are now in August 2008 taking the matter, "ndia's aggression on and oppression of Muslims in Kashmir"to the United Nations; they are not the first. Jawaharlal Nehru was the first to take the matter to the United Nations.]

The communists in the Telangana areas of Nizam's Hyderabad who were earlier fighting the Razakars and the Nizam to establish a Telangana Republic, had now turned their guns against

India, characterizing Nehru's government as a stooge of Anglo-Indian imperialism and India's Independence as bogus. Indian Communists were tutored to fight Nehru's India by communist theoreticians in the UK, COMINFORM (post Second World War, Pope and Caliph-like for communists) and Stalin. Since the communists turned against India, the remnants of the Nizam's forces and Razakars made over their weapons to the communists. This is yet one more instance of the communists' immense, unsolicited love and support for Muslims in India. {The other grave instance is the acceptance of Mohammed Ali Jinnah's characterisation of Muslims as a separate nation, different from the Indian nation and Moslems therefore are entitled to the partition of India and establishment of their national Islamic state. No wonder now, once again it is communists, their fellow-travelling ex-judges and professors and advocates who have constituted a "People's Tribunal", to establish that the Indian government is oppressing Muslims in Hyderabad, Muslims who are being apprehended or questioned as part of the investigations into the jihadi terrorist bombings in Bengalure, Hyderabad, Ahmadabad and other places.

The Kannada-speaking parts of Nizam's Hyderabad were merged in the Karnataka state, the Maratha-speaking areas of Nizam's Hyderabad were merged with Maharashtra state and Telugu speaking parts were merged with Andhra to form Andhra Pradesh, after the State's Reorganisation Report in 1956. Since then, the governments of Karnataka and Maharashtra, both of them almost always Congress or (in Karnataka, 'secular' Janata Dal also), have been declaring 17th of September as a holiday in the respective areas and officially celebrating the liberation of those areas from the Nizam's and Razakars' rule. This does not happen in Telangana area of Andhra Pradesh. Why is this? This state has been ruled by 'secular' Congress and TDP. Is ending of the Muslim rule of Nizam in Telangana a communal act? And was the government of India guilty of communalism in liberating Telangana area from the rule of Nizam and Razakars? Successive governments of Andhra Pradesh have even been frowning upon those organisations which have been observing 17th September as a day of liberation from Nizam's misrule. This is what secularism is!

There is a Swamy Ramananda Theetha Trust and Institute in Hyderabad; Sri K V Keshavulu the venerable Congress-man is its chief executive. At the usual annual meeting this year (2008) Members of the Trust and institutes from Marathwada and Karnataka regions attended the meeting. They inquired of its chief executive as to why his governments is not declaring 17th September a holiday to celebrate liberation of Telangana areas from the Nizam. The Chief Executive has taken up with Sri Veerappa Moily who is Subedar of Sonia Gandhi in charge of Andhra Pradesh Congress, that he may advise the government of Andhra Pradesh to act in the manner of the governments of Maharashtra and Karnataka. Silent Moily's aide is reported to have replied that the celebration of 17th September as Liberation Day in Telangana would offend the sentiments of Muslims and that the Chief Minister of A P should not be embarrassed in view of impending elections. This is secularism, as practised by Congress (I). It is not that the other 'secular' parties like TDP would not do like the Congress. They too care for the sentiments of Muslims and outbid the Congress to please and gratify whom they consider their vote bank.

In these circumstances where is the question of any 'secular' government in Andhra Pradesh or elsewhere in India ever willing to catch jihad terrorists, much less punish them? Even the feeble attempts that the intelligence and law enforcing government agencies are making, to find out who the terrorists and their supporters are, are fiercely opposed by Muslims, their perpetual friends,

Marxists and various brands of communists, all masquerading as champions of human rights and civil liberties. They have constituted a People's Tribunal and got all the Hyderabad Muslims who were questioned by the intelligence and investigative agencies to depose that they had been tortured, and harassed because they happen to be Muslims. Questioning them is held to be violation of civil liberties and human rights. So, the Tribunal is submitting to the Human Rights Commission to inquire into this government violation of Muslims' human rights. They are not telling the country that Muslim countries do not accept the United Nations' Universal Declaration of Human Rights; Muslim countries have come out with their own ***Islamic Declaration of Human Rights,*** to emphasize that they are not part of the non-Muslim humanity, but a separate, distinct species of homo-sapiens namely ***Muslims***.

So, after 60 years of the end to the Nizam's and Razakars's rule in Telangana, the heirs and descendents of the Razakars have once again come to exercise de facto rule, if not in the whole of Andhra Pradesh, in Hyderabad and its environs. A senior Muslim Congress leader who happens to be the Vice-Chairman of the Andhra Pradesh Legislative Council has audaciously written in a Telugu paper that despite seven centuries-long identification with and part of India's life, Muslims are not having adequate representation and that they are leading insufferably hopeless lives in India and that they should be given representation in legislatures and elsewhere in proportion to their furiously growing population; despite 10% Moslems holding all power over 90% Hindus till as recently as 1948 in Telangana. The pre-1947 Muslim question is back in India, more so in Andhra Pradesh, with Hyderabad becoming the factory and safe house for jihadi terrorists. And it is, as in the past, tolerated by not only Congress but by numerous 'secular' parties. To forget history, is difficult. It is dangerous to remember too!

"The TIMES (LONDON) ran a thousand words obituary [1967] over Asaf Jah Nizam as a miser who shuffled around his Palace in a battered face worrying about the grocery bills for his three wives, 42 concubines, 200 children, 300 servants and ageing retainers, including his private army armed with muzzle loaders" Page XIV

The Nizam had 400 women in his Zanana

Nov 1766, Nawab Asaf Jah Nizam Ali Khan ceded Northern Sarkars to the English who agreed to pay Nizam a rent of Rs.900,000 per annum

In August 1968, 500 members of the newly formed Nizam's Estate Dismissed Employees' Association marched on Chiran Palace demanding severance pay and pensions

The Nizam formed 54 Trusts (Page 242)

Zahir Ahmed served as Hyderabad's representative at the United Nations Security Council complaining against India's "aggression" on Hyderabad. He had been closely associated with Walter Monckton in negotiations between Hyderabad and the government of India. After the Police Action Nehru appointed him to wind up Hyderabad affairs in London……….He Hindu good connections with Nehru-Indira Gandhi family (Page 241)

[Not only Zahir Ahmed but many other Muslims, 'nobles' khandanis, who were conspirators and counselors of the Nizam in his efforts to declare himself as an independent Islamic country were favoured by Jawaharlal Nehru and given high positions in his government-Ed]

## తెలంగాణ విమోచన షష్ట్యబ్దపూర్తి విఘటక శక్తుల విజృంభణ

డా॥త్రిపురనేని హనుమాన్ చౌదరి

నైజాం నవాబు పాలనలోని తెలంగాణ, మరాఠ్వాడ, కర్ణాటక ప్రాంతాలు 1940వ దశకంలో ఆధిక్యత కోసం పెనగుతున్న నాల్గు శక్తులకు రణరంగం. వీరు నైజాం నవాబు మజ్లీస్ ఇత్తెహద్ ఉల్ ముస్లమీన్ (యం.ఐ.యం), హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు. యం.ఐ.యం 1926లో, ముస్లింలను సంఘటిత పఱచి నైజాం నవాబును మహాబలవంతునిగా చేయుటకై హిందువులను మతం మార్పించి ముస్లిం మెజారిటీ సాధించుటకై నవాబుగారి ఆశిస్సులతో స్థాపించబడింది. 1946లో లాటూరు పట్టణంలో చిన్న లాయరుగా ఉన్న, అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ పట్టభద్రుడు కాసింరజ్వీ యం.ఐ.యం మూడవ అధ్యక్షుడయి, హైదరాబాద్‌ను ఒక స్వతంత్ర ఇస్లామిక్ రాజ్యంగా చేయదలచి, నానా భీభత్సం సృష్టించి, చివరకు నైజాం పదవీచ్యుతికి, హైదరాబాద్ భారత్‌లో విలీనమవడానికి ప్రధాన కారకుడయ్యాడు. ఆ 1940 దశకంలోనే, కమ్యూనిస్టులు ముందు యం.ఐ.యం, రజాకర్ మూకలుతోనూ, తరువాత వారి అవశిష్టాలతో కలసి, భారత ప్రభుత్వ పోలీసు సైన్యాలతోనూ యుద్ధం సలిపి అణచివేయబడ్డారు. 1947 ఆగస్టు 15 తర్వాత స్వతంత్ర దేశంగా ఉండటానికి ఆయుధాలను రజాకర్ అల్లరి మూకలను, సైన్యాన్ని ఏర్పరచుకోవడంతోబాటు పాకిస్తాన్‌కు జన్మదిన శుభాకాంక్షలుగా పదికోట్ల రూపాయలను దానం చేయటం, హిందువులను నానా విధాలుగా భాదించడం ఇతర రాష్ట్రాల నుండి ముస్లింలను రప్పించుకొని, తమ సంఖ్య పెంచుకోవడం అప్పటి వైస్‌రాయ్ తర్వాత గవర్నర్ జనరల్ అయిన మౌంట్‌బాటన్ సానుభూతితో భారత ప్రభుత్వంతో ఒక విశిష్టమైన ప్రత్యేకమైన ఒడంబడికను కుదుర్చుకునే మిషతో అంతంలేని మంతనాలు జరపడం, ఢిల్లీలో ఒప్పకున్న షరతులను, హైదరాబాదు వచ్చి వాటిని తిరస్కరించడం ఇలా జరుగుతుండగానే, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి భారతదేశం హైదరాబాదు మీద నిష్కారణంగా దండయాత్ర చేయబోతోందని ఫిర్యాదు చేసి అచటకి ఒక ప్రతినిధి మండలిని పంపడం కాసిం రజ్వీ ఢిల్లీలోని ఎర్రకోట మీద ఇస్లాం జెండాను ఎగురవేస్తారని, యావద్భారతంలోని ముస్లింలు తనకు అండగా ఉండి భారత ప్రభుత్వం మీదకు ఎదురు తిరగాలని కోరడం ఒక విపత్కర పరిస్థితిని సృష్టించాయి. నెహ్రూ నైజాంకు వ్యతిరేకంగా ఏ కఠిన చర్యను తీసుకోవడానికీ సుముఖులు కాదు. 1948 జనవరిలో కె.ఎమ్.మున్షీ గారుభారత ప్రభుత్వం యొక్క ఏజంట్ జనరల్‌గా హైదరాబాదు పంపబడ్డారు. వీరు ఎప్పటికప్పడు హోం మంత్రి అయిన సర్దార్ వల్లభాయి పటేల్ గారికి రజాకర్లు నిజాం ప్రభుత్వం, కమ్యూనిస్టులు చేస్తున్న ఆగడాలను గురించీ, వారి కుట్రలు, యుద్ధ సన్నాహాలను గూర్చి చెబుతూ, రాస్తూ ఉండేవాడు. 1948 జూన్ 21న మౌంట్‌బాటన్ పదవీ విరమణ చేసి ఇంగ్లాండుకు వెళ్లిపోయాడు. దాంతో సర్దార్ పటేల్‌గారు నిజామ్ మీద సైనిక చర్య తీసుకోకపోతే పరిస్థితులు విషమిస్తాయని 1948 సెప్టెంబరు 13వ తేదీన ఉదయం 4గంటలకు భారత సైన్యం హైద్రాబాదును నిజాం నుండి విముక్తి చేయడం కోసం పంపించే ఆజ్ఞను మన సైన్యాధిపతికి ఇచ్చారు. ఆయన బ్రిటీష్‌వాడు. ఆయన జిన్నాగారు చనిపోయిన తరువాత పాకిస్తాన్ సంతాపంలో ఉండగా భారత్‌లోని ముస్లింల మనోభావాలకు కష్టం కల్గిస్తుందని ఈ సైనిక చర్యను వాయిదా వేద్దామని పటేలుగారికి సలహానివ్వగా, "చెప్పినట్లుచేయ్" అని పటేల్‌గారు గద్దించారు. ప్రవేశించిన నాల్గురోజుల్లో భారతసైన్యం నిజాం సైన్యాన్ని, రజాకార్లను తుదముట్టించింది. సెప్టెంబరు 17న సాయంకాలం 4:18 గంటలకు తన రేడియో మీద నైజాం నవాబు తన లొంగుబాటును ప్రకటించి, తన ప్రధానమంత్రి లాయక్ అలీని పదవీచ్యుతుణ్ణి చేసి, మన సైన్యాధిపతియైన మేజర్ జనరల్ చౌదరీకి హైదరాబాద్ ప్రభుత్వాన్ని అప్పగించాడు.

ఈ చరిత్రలోని కొన్ని ముఖ్యఘట్టాలను తలచుకుంటే హైదరాబాదులో, దేశంలో పునరావృతం అవుతున్న విభాజకత, యం.ఐ.యం వారసుల దినదినాభివృద్ధి చెందుతున్న కిరాతక చర్యలు మనం అర్థం చేసుకోగల్గుతాం. వాటిని నియంత్రించడానికి మనకు సరియైన అవగాహన కల్గుతుంది.

1940వ దశకంలో దీన్‌దార్ అనే ఒక ముస్లిం మతసంస్థ బలవంతపు మతమార్పిడులకు ఉద్యమించింది. నిజాం ప్రభుత అండదండలు దీన్ దారుకుండేవి. ఈ మధ్యనే ఆ దీన్‌దారు రంగంలోకి తిరిగి దిగి, హైదరాబాదులో మత కల్లోలాలు రెపెట్టడానికి ప్రయత్నిస్తోంది. ఆవానుల్‌వాన్ అనే తమ పుస్తకంలో ముస్లింలకు దీన్‌దార్ ఇలా ఉద్బోదించింది. "ఓ ముస్లిం సోదరులారా! మన పవిత్ర గ్రంథం ఖురన్ మీకు ఒకే ఒక పాఠాన్ని చెప్పింది. అదేమిటంటే మీరే దేశంలో నివసిస్తున్నారో దాన్ని పాకిస్తాన్‌గా చేయాలి. మరో మాటల్లో ముస్లిమేతరులను ఖురాన్ పవిత్ర జలాలను నిర్బందంగా తాకించాలి. "మూడు వంతులు పేడ, ఒక వంతు పాలు ఉన్న పాత్రను శుభ్రమైనదనలేము..". "కాఫిర్లు ఉన్నంతకాలము ఏ దేశాన్ని పాకిస్తాన్ అనలేము." దీన్‌దార్ నియంత సిద్దిఖీ హిందువుల మీద "జీహాద్" ప్రకటించి లక్షమంది ముస్లింలను హిందువులపై యుద్ధం కోసం ఆహ్వానించాడు.

**ఇక కాసిం రజ్వీ ప్రగల్భాలు**

1948 మార్చి 31న ఆయుధ సంచయ వారాన్ని ప్రారంభిస్తూ గర్జించాడు. "హైదరాబాదు ఒక ఇస్లామిక్ రాష్ట్రం... భారతదేశం మనపై దురాక్రమణ చేస్తే, భ్యారత్‌లోని 4.5 కోట్ల ముస్లింలు భారత ప్రభుత్వంపై ఎదురు తిరిగి తమ జెండా నెగురవేస్తారు. హిందువులు కాఫర్‌లు. రాళ్లను, కోతులను పూజిస్తారు. ఆవు మూత్రం తాగుతారు. ఆవు పేడ తింటారు. హిందువులు రాక్షసులు. వారు మనమీద పరిపాలన చేయసాహసించడం ఆ దురాశ ఒక పగటి కల.... దానికి జవాబు ఝుళిపించిన ఖడ్గం". ఇంతటితో ఆగక 1948 ఏప్రిల్ 8వ తేదీన మరో ప్రలాపం చేసాడు, " హైదరాబాదు దత్త మండలాను (రాయలసీమ) తిరిగి స్వాధీనం చేసుకుంటాం. బంగాళాఖాతం యొక్క జలాలు మన సార్వభౌముని పాదాలను కడిగే రోజు దూరంలో లేదు. మన ప్రభువు హైదరాబాదు, బేరార్‌ల నిజామే కాదు, ఉత్తర సర్కార్ (నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు ఉన్న జిల్లాలు)లకు కూడా నిజామే!"

1947 ఆగస్టు 15న హైదరాబాదు నిజాము ఐక్యరాజ్యసమితి యొక్క సహాయాన్ని అర్థిస్తూ "భారతదేశం నైజాం యొక్క సార్వభౌమత్వంపై యుద్ధం ప్రకటించిందని" చెప్పారు. 1948 సెప్టెంబరు 7వ తేదీన హైదరాబాదు రాష్ట్రంలో రజాకర్ల, కమ్యూనిస్టుల దౌష్ట్యాలను ఆపటానికి ప్రజల ప్రాణ రక్షణకై, నిజాం ప్రభుత్వానికి సహాయం చేయడానికి భారత సైన్యాన్ని పంపిస్తానని సర్దార్ పటేల్ ఉత్తరం వ్రాసారు. నైజాం నుండి ఏ జవాబు లేదు. సెప్టెంబరు 9న సర్దార్‌పటేల్ 13వ తేదీన భారత సైన్యాన్ని పంపడానికి ప్రభుత్వంచే నిర్ణయం చేయించారు. సెప్టెంబరు 12న పాకిస్తాన్ నిర్మాత, ఆ దేశపు గవర్నర్ జనరల్ మహమ్మదాలీ జిన్నా చనిపోయారు. అపుడు మన దేశ సర్వసేనాని బ్రిటీష్ వాడైన జనరల్ బూకర్. "పాకిస్తాన్, ముస్లింలు శోకంతో ఉన్నప్పడు, ఆ అదను చూసుకుని భారత్ హైదరాబాదుపై దండయాత్ర చేసిందనీ, ఇతర దేశాలు నిందిస్తాయి. బాంబే, ఢిల్లా, అహ్మదాబాదులను బాంబు చేయడానికి హైదరాబాద్ వాయుసేనలు సిద్ధంగా ఉందని హెచ్చరించాడు బూకర్. ఆ మాటలు పక్కనబెట్టి "ఆజ్ఞను అమలుచెయ్" అని సర్దార్ పటేల్ హూంకరించారు. సెప్టెంబరు 17వ తేదీన నిజామ్ పాలన అంతమయిపోయింది. రజాకర్లు తమ గడ్డాలు తీసివేసి తమ సైనిక దుస్తులను విడిచి ఇళ్లల్లో దాక్కున్నారు. 1948 నవంబరు 23న నైజాం భారత్ యొక్క రాజ్యాంగ చట్టాన్ని ఒప్పుకుని తన రాజ్యాధికారాన్ని త్యజించాడు.

"భారత సైన్యాలు గనక హైదరాబాదులో ప్రవేశిస్తే కోటీఅరవై లక్షల హిందువులను సజీవ దహనం చేస్తామన్న" రజ్వీ తోకముడుచుకుని భారత సైన్యానికి బందీ అయినాడు.

సర్దార్ పటేల్ యొక్క ధైర్యం, అచంచల విశ్వాసం విభజన తర్వాత మిగిలిన భారతాన్ని అంతర్గత శత్రువులు లేకుండా అభేద్య రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే ధృఢనిశ్చయం మనకు స్ఫూర్తి దాయకం కావాలి. లోక్‌సభలో సైనిక చర్యకు ముందు ఐక్యరాజ్యసమితికి వెళ్లడానికి హైదరాబాదు సంస్థాన ప్రతినిదులకు సౌకర్యం కల్పిస్తాయనే ప్రశ్నకు ఆయన సమాధానం: "Yes, Just in the same way as ... would give the facilities of Madras to go to UNO for the Zamindari (abolition) Bilb."

ఈనాడు హైదరాబాదులో కొన్ని ముస్లిం వర్గాలు, పాలకపక్షంలో దూరినవారి ప్రతినిధులు, మంత్రులు ఏం చేస్తున్నారో, ఏం సాధిస్తున్నారో గమనిస్తే, తిరిగి యం.ఐ.యం హైదరాబాదు పాత నగరంలో తన ఆధిక్యతను స్థాపిస్తోందని తెలుస్తుంది. పాకిస్తాన్ నుంచి, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటు ముస్లింలను పోలీసులు పట్టుకుంటే, దౌర్జన్యపు ప్రదర్శనల ద్వారా వారిని విడిపించుకుంటున్నారు. పాతబస్తీలో మంత్రులు కూడా వారి అనుమతి లేనిదే, తనిఖీలకై ప్రవేశించటానికి వీల్లేదంటున్నారు. సాహసించిన మంత్రులు క్షమాపణ చెప్పి పలాయనం చేస్తున్నారు. వారి అక్రమ కట్టడాలను నిలిపివేసే ప్రభుత్వాధికారులను దుర్భాషలాడి, బలప్రయోగం చేస్తూ గాలిలోనికి తుపాకులు పేలుస్తూ, విధులను నిర్వహించే ప్రభుత్వాధికారుల మీద పోలీసు కేసులను పెట్టించగలుగుతున్నారు. మక్కామసీదులో బాంబులు పేలిన తరువాత బయటకు వచ్చి హిందువుల దుకాణాలను కార్లను ఆస్తులను విధ్వంసం చేస్తున్న మూకలను అదుపులోకి తీసుకున్న పోలీసులపై తమ మతస్తులపై పోలీసులు హింసను ప్రయోగించారని, బాంబు పేలుడు కేసు కాకుండా, అల్లరిమూకలను అదుపు చేయబూనిన పోలీసులపై ఒక కమీషన్‌ను వేయించగల్గారు.

తస్లీమా నస్రీన్ అనే ప్రఖ్యాత బంగాలీ ముస్లిం రచయిత తమ మతంపై, ప్రవర్తపై అనుచిత వ్యాఖ్యాలు చేసిందని, తమ పుస్తక విమోచనకు హైదరాబాద్ వచ్చినప్పుడు, ఆమెపైనే దాడిచేసి, చంపుతామని బెదిరించి, ఆమె పైనే "శాంతిభద్రతలకు విఘాతం కల్గించిన"దనే నెపంపై కేసు నమోదు చేయించగల్గారు. వారి మతస్థలమని చెప్పకునే అహ్మదీయ సంప్రదాయకులు ఒక బహిరంగ సభ పెట్టుకోబోతే, వారు ఇస్లాం మత విద్రోహకులు కాబట్టి వారి సభకు ప్రభుత్వం చేత భంగం కల్గించగల్గారు. పాపం, ఆ అహ్మదీయ మహ్మదుశాఖవారు, "మత సహనమున్న భారదేశంలో ఉన్నామనుకున్నాం మేము. కాని మేం మరమత ద్వేషి అయిన పాకిస్తాన్‌లో ఉన్నామని తేలింది" అని విచారించారు.

నైజాం ప్రభుత్వంలో ఎటువంటి మర్యాదలు, విశిష్ట ప్రయోజనాలు పొందుతుండే వారో, అదే విధంగా పరిమితిలేని మైనారిటీ కాలేజీలు స్థాపించుకుంటూ, అందులోని సీట్లను హిందువులకు అమ్ముతూ, ప్రభుత్వం చేత, హిందువులచేత స్థాపించబడ్డ సంస్థల్లో రిజర్వేషన్లు పొందుతున్నారు. ప్రభుత్వం ఆర్థిక సంస్థల నుండి అప్పులు తీసుకుని రూ.500 కోట్ల ఋణాలను మాఫీ చేయించుకోగల్గారు.

ఎస్‌సి/ఎస్‌టిల మాదిరిగా స్కాలర్‌షిప్‌లను, ఫీజు మాఫీలను, హాస్టళ్లను, ఉచిత ఆవాస విద్యాలయాలను పొందగల్గుతున్నారు. ప్రభుత్వ స్థలాల్లో మజార్లను మసీదులను ట్రాఫిక్ జామ్‌లను తగ్గించడం కోసం రోడ్లను వెడల్పు చేయడానికి వేరొకచోట నిర్మిస్తామంటే ఇతర మతాల ప్రార్థనాలయాలవారు ఒప్పుకోగా, వీరు మాత్రం ఒప్పుకోకపోతే ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. తెలుగు అకాడమీకై తెలుగు విశ్వవిద్యాలయానికి కూడా ఇవ్వనంత, వాటికిచ్చిన గ్రాంటులకు రెండు మూడు రెట్లు గ్రాంట్లను ఉర్దూ అకాడమీకి ఇప్పించుకోగల్గారు. వీరి ఓట్లకై ఆత్మగౌరవాన్ని త్యజించి వేషభాషభూషణలను మార్చుకొనే హిందూ రాజకీయ నాయకులను తమ వద్దకు రప్పించుకుని, వాగ్దానాలను పోటీబడి ఇచ్చేలా చేసుకుంటున్నారు. వారిచ్చే ఇఫ్తార్ విందులను పొందగల్గుతున్నారు. ఆనాడు నైజామ్ ప్రభుత్వం ద్వారా రజాకార్ల ద్వారా ప్రయోజనాలను పొందితే, ఈనాడు అధికాధికమౌతున్న తమ జనసంఖ్యకున్న ఓట్లచేత, ముస్లిమేతరుల్లో భావదాస్యాన్ని సృష్టించి, భయాన్ని రగుల్కొలిపి, నిర్హేతుకమైన, అర్హతలేని ప్రయోజనాలనెన్నింటినో పొందగల్గుతున్నారు. అరవై ఏళ్ల క్రితం రాజరికంతో ఆధిపత్యం చెలాయిస్తే, ఈనాడు ఓట్ల బలంతో, బాంబు బెదిరింపులతో (పార్లమెంటుపై దాడి చేయించిన అఫ్జల్‌కు ఉరిని బెదిరించి నిలిపి వేయించగల్గడం) ఆధిపత్యాన్ని పొందుతున్నారు. ఆనాడు కాసిం రజ్వీ ఆశించినట్లుగా ఆంధ్రప్రదేశ్‌లో పొందిన ప్రయోజనాలను భారతదేశమంతటా పొందజూస్తున్నారు.

# కళింగ కల్లోలం

డా॥త్రిపురనేని హనుమాన్ చౌదరి

డా॥గోపరాజు నారాయణరావుగారిపై శీర్షికగల వ్యాసం (సాక్షి 11-9-2008) బహు జ్ఞానోదయంగా ఉన్నది. ఈ సందర్భంలో మరికొన్ని వాస్తవాలు తెలుసుకోవడం అవసరం. "ఒరిస్సా లోని అట్టడుగు వర్గాలలో రాజ్యమేలుతున్న దారిద్ర్యాన్ని ప్రభుత్వాలు పట్టించుకోని ఫలితంగా అక్కడికి మతసంస్థలు (క్రిస్టియన్ మిషనరీలు) చొరబడ్డాయి." ఇది సంపూర్ణ సత్యం కాదు. దారిద్ర్యం లేని ఆంధ్రప్రదేశ్, గుజరాత్ తమిళనాడులలో కూడా క్రిస్టియన్ మిషనరీలు మత మార్పిడుకై వందల కోట్ల రూపాయలు విదేశాల నుండి పోగు చేసుకుని ఇక్కడ బీదవారికి మతమార్పిడుల కోసం పంచుతున్నారు. కాబట్టి క్రిస్టియన్‌ల యొక్క మత మార్పిడుల ఉద్యమాలు దారిద్ర్య నిర్మూలన కోసం కాదు. పేదవారికి ఆదుకోవడానికి కాదు. కేవలం మత మార్పిడి కోసమే. వారి, వారి దేశాలలో ఎంతోమంది బీదవాళ్ళు ఉండగా వారికి సేవ చేయకుండా భారతదేశానికి మీ మిషనరీలు మత మార్పిడులు కాక మరేందుకు వస్తున్నారు అని గాంధీగారు మిషనరీలను ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తనకు అధికారం కనుక ఉంటే మిషనరీల నందరినీ భారతదేశం నుండి గెంటేస్తానని ఒక అమెరికన్ మిషనరీ మహాశయుని ప్రశ్నకు ఖచ్చితమైన నిర్ద్వందమైన జవాబు ఇచ్చారు.

మత మార్పిడుల వలన ఇంటిలో, ఊరిలో, సమాజంలో కల్లోలం వస్తుందనడానికి క్రైస్తవులకు పవిత్ర గ్రంథమైన New Testament లో ల్యూక్ యొక్క Gospel (సత్యవాణి) 12వ అధ్యాయంలో ఈ క్రింది వచనాలలో Jesus Christ ఇలా అన్నారు.

51: "నేను ఈ భూమిపై శాంతిని ప్రసాదించుటకు వచ్చానని అనుకుంటున్నారా? కానేకాదని నొక్కి చెపుతున్నాను. విభజన కోసం వచ్చాను".

52: "ఇప్పటి నుండి ఒక గృహంలోని ఐదుగురు విభజింపబడతారు. ముగ్గురు ఇద్దరికి వ్యతిరేకంగా, ఇద్దరు ముగ్గురికి వ్యతిరేకంగా".

53: "తండ్రి పుత్రుల నుండి విభజింపబడతాడు; పుత్రుడు తండ్రికి వ్యతిరేకి అవుతాడు; తల్లి కూతిరికి వ్యతిరేకంగానూ; కూతురు తల్లికి వ్యతిరేకంగాను ఉంటారు".

మత మార్పిడులు చేస్తున్న మిషనరీల యొక్క చేష్టల వలన పైన ఏసుక్రీస్తు చెప్పిన సత్యవాణి వాస్తవాన్ని మనకు చవి చూపిస్తుంది. కుటుంబంలో కొంతమంది క్రైస్తవం పుచ్చుకుంటున్నారు. చుట్టూ కొంతమంది క్రైస్తవం పుచ్చుకుంటున్నారు. గ్రామంలో కొంతమంది క్రైస్తవం పుచ్చుకుంటున్నారు. ఈ విధంగా ఇంట్లో, కులంలో, తెగలో గ్రామాలలో, ప్రదేశంలో ఇంతవరకు ఒకే విశ్వాసంతో, ఒకే విధమైన పూజలు చేస్తున్నారు. ఒకే దేవుళ్ళను నమ్మినవారు పరస్పరం ద్వేషించుకుంటూ కల్లోలాలకు, మతకలహాలకు, మారణహోమానికి తయారవుతున్నారు. ఒకప్పుడు మతకలహాలు హిందువులు - ముస్లింల మధ్యనే ఉంటే క్రైస్తవులు చేస్తున్న ఉధృత మత మార్పిడుల వలన తమ మతాన్ని తమ మత స్వాతంత్ర్యాన్ని, తమ సంస్కృతిని రక్షించుకోవడానికి సమాయత్తమైన హిందూ వర్గాల మధ్య విదేశీ ద్రవ్యంతో అబద్దపు ప్రచారాలతో, ద్రవ్య ప్రలోభాలతో, హిందూ మత సంస్కృతి దూషణలతో అమాయకులకు మోసపూరిత మహిమలను చూపిస్తూ మిషనరీలు మత మార్పిడులు చేస్తూ ఉండటం మూలంగా ప్రస్తుతం హిందూ - క్రైస్తవ మత కలహాలు కూడా పెరుగుతున్నాయి. అశాంతి, అభద్రత, హత్యలు వాటి పర్యవసానం. మత మార్పిడి అనేది బహుళజాతి మతసంస్థల వ్యాపార పద్దతులలో జరుగుతోంది. ఏ విధంగా అయతే నాణ్యత లేని విశ్వసనీయం కాని మందులను, తిను పదార్థాలను అమ్మే కంపెనీలను నిషేధించవలసిన బాధ్యత ప్రభుత్వాలకు ఉన్నదో, అదే విధంగా శాంతికి, భద్రతకు, పరస్పర ప్రేమకు హానికరమైన మతమార్పిడి వ్యాపారాన్ని నిషేదిస్తే కాని సమాజంలో శాంతి ఉండదు. ఫాదర్ వెరియర్ ఎల్విన్ (Fr. Veriyar Elvin) 1950 దశకంలోనే నెహ్రూ గారికి అనుసుచిత తెగలో ఉన్న ప్రదేశాలలోకి క్రిస్టియన్ మిషనరీల ప్రవేశాన్ని నిషేధించే చట్టం తెమ్మని ప్రార్థించాడు. నెహ్రూగారు ఏమీ చర్య తీసుకోలేదు. పర్యవసానాలు మనం చూస్తున్నాము.

# ఒరిస్సాలో కంధమల్ కాలుడు
# ఐలయ్య గారి అభాండాల కథనం

డా॥త్రిపురనేని హనుమాన్ చౌదరి

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవిలోయున్న కంచ ఐలయ్యగారి వ్యాసం (సూర్య 14-09-2008) చదివి, అంతటి ఆచార్యులు ఎన్నో అవాస్తవాలతో కూడిన వ్యాసం వ్రాయడమేమిటని ఆశ్చర్యచకితుణ్ణయ్యాను. నిజాలను వివరిస్తాను.

కంధా ప్రజలు ఆదిమజాతి (Tribals) వారు. అనాదిగా వారు నివసిస్తూ, పాలిస్తూ ఉన్న భూమి కాబట్టి ఆ జిల్లాకు కంధామల్ జిల్లా అనే పేరు పెట్టబడింది. వీరి జనాధిక్యతయున్న జిల్లాలోనే 'పాన్' కులానికి చెందిన షెడ్యూల్డ్ కాస్ట్ హిందువులు అల్ప సంఖ్యాకులు. కంధాలు బహుస్వల్ప సంఖ్యలో క్రిస్టియన్ మతం పుచ్చుకున్నారు. ఇలా మతం మార్చుకున్న కొద్ది మందినీ ఆత్మగౌరవం లేనివారుగా అత్యధిక కేంద్రాలు పరిగణిస్తారు. షెడ్యూల్ జాతి (Tribe) వారు మతం మార్చుకున్నా రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లుకు అర్హులే.

యస్.సి లయిన 'పాన' కులస్తులకు రిజర్వేషన్‌లు ఉన్నాయి. వారు కులం, అంటరానితనం లేవని చెప్పబడే క్రిస్టియన్ మతం పుచ్చుకుంటే ఎస్.సిలకున్న రిజర్వేషన్లు ఉండవు. కంధా తెగ ప్రజలు, పాన కులస్థులూ "కుయి" అనే ఒక భాషను మాట్లాడతారు. ఈ కారణంగా మతం మార్చుకున్న పాన కులంవారు, రిజర్వేషన్లను కంధా వారివలె పొందడానికై "మమ్మల్ని షెడ్యూల్డ్ ట్రైబ్‌గా పరిగణించాలని ఉద్యమిస్తున్నారు". (రాజస్థాన్‌లోని గుజ్జర్లు తమను 'మీనా' జాతి వారి షెడ్యూల్డ్ తెగలో చేర్చమని ఉద్యమించినట్లుగా.) క్రిస్టియన్లు మా తెగలో కలుపబడితే మాకున్న ఎస్.టి రిజర్వేషన్లు పలుచబడతాయనే కారణం వలన కంధా తెగ వారు మతం మార్చుకుని, భాషా ప్రాతిపదికన పానాలను తమ తెగలో కలుప కూడదని, పానా క్రిస్టియన్‌లను వ్యతిరేకిస్తున్నారు. కంధామల్ జిల్లాలోని కలహాలు హిందూ, క్రిస్టియన్‌ల కలహాలు కావు; మూలతః, మతం మార్చుకుని కూడా, పూర్వావస్థలో హిందువులయినప్పటికీ, కంధా తెగ మాట్లాడుతున్న కుయి భాషను మేమూ మాట్లాడుతున్నాము కాబట్టి, రిజర్వేషన్ లాభాలను పొందడం కోసం, హిందువులు గానే ఉంటున్న కంధా జాతి ప్రజల నోట్లో మట్టి కొట్టడం కోసం, పానా కుల క్రిస్టియన్‌లు చేస్తున్న కుట్రలే కంధా - పానా ప్రజల కలహాలకు అసలైన కారణం. పోతే హిందూ - క్రిస్టియన్ సమస్య ఎలా వస్తోంది? ఒక్క కంధామల్ జిల్లాలోనే 360 మతమార్పిడిని ప్రోత్సహించే మఠాలు, వందల కోట్ల రూపాయలను విదేశాల నుండి పొందుతూ, ఇటీవల మత మార్పిడులను ముమ్మరంగా చేయిస్తున్నారు. 1961లో ఈ జిల్లాలో 2శాతం ఉన్న క్రిస్టియన్లు, 1971లో 6శాతం అయి, 2001 సం॥నికి 27శాతం అయ్యారు. తమ తమ దేశాలలో ఉన్న బీద క్రిస్టియన్లను (ఉదాహరణకు అంటరానితనానికి, బానిసత్వానికి, క్రిస్టియన్ మతం పుచ్చుకున్నప్పటికీ వందల ఏండ్లుగా వివక్షతకు, పేదరికానికి గురవుతున్న క్రిష్ణ వర్ణ -నల్ల- ఆఫ్రో అమెరికన్లు) విస్మరించి, 360 మిషనరీ మఠాలు, ఇక్కడి బీదవారిని మానవతా దృష్టితో, కరుణార్ధ్ర హృదయంతో ఆదుకోవడానికి వచ్చారా? లేక ప్రపంచంలో క్రిస్టియన్ జనసంఖ్యను పెంచడం కోసం, సంపన్న దేశాలలో భారతదేశంలోని బీద ప్రజలను ఆదుకుంటామని చెప్పి, ధనం సంగ్రహించి ఆధనంతో ఇక్కడి బీదవారిని తమ మతంలోకి మలచుకుంటున్నారా? తమ మతంలో కులం లేదన్న మత ప్రచారకులు క్రైస్తవ దళిత కులాన్ని ఎలా కొనసాగిస్తున్నారు? తమలో మతం మార్చుకున్న హిందూ దళితులు 75 శాతం పైగా ఉన్నా, దళిత క్రైస్తవులకు వందల బిషప్‌ల పదవులలో 2% కూడా ఇవ్వలేదే? వారికి క్రైస్తవ సంస్థలలో (పాఠశాలలు, వైద్యశాలలు, మఠాధిపతులు) రిజర్వేషన్లు లేవే ! ఆసియా ఖండంలో 400 సంవత్సరాలనాడు క్రిస్టియన్‌లుగా మార్పింపబడ్డ ఫిలిప్పిన్ దేశవాసులు మన ఖండంలోని అతి బీద దేశంగానే ఉంటున్నారే ! దక్షిణాఫ్రికాలో వలసవచ్చి వందల సంవత్సరాలు రాజ్యం చేస్తూ, ఆ దేశపు నల్ల జాతి వారిని క్రిస్టియన్‌లుగా మార్చి 1994 వరకూ అంటరాని వారిగా ఉంచి, వారికి ఓటు హక్కు కూడా లేకుండా చేసి, వారి భూములను లాక్కొని, వారిని కటిక బీదవారిగా చేసారే? కంధామల్ జిల్లాలో కంధా

వనవాసి జాతికే స్వామ్యం ఉన్న భూములను ఎన్నో అన్యాయ మార్గాల ద్వారా క్రిస్టియన్ మతం పుచ్చుకున్న పానా కుల "దళితులు" కాజేసారే? ఇదేం క్రిస్టియన్ కరుణ, సమాజ సేవ, న్యాయం?

విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్, స్వామి లక్ష్మణానందలు ఈ జిల్లాలో ప్రవేశించిన తర్వాతే మత కలహాలు చెలరేగుతున్నాయని ఐలయ్యగారు ఓ అవాస్తవాన్ని వ్రాశారు. పది పన్నెండు సంవత్సరాల ముందు ఈ సంస్థల ఉనికి కంధామల్‌లో అతి స్వల్పం. కానీ 1992లో ఈ పరివారం అక్కడ లేనప్పుడు, కంధా - పానా అనుయాయులు మూడు నెలలపాటు యుద్ధం చేసుకున్నారు. 20మందికి పైగా చనిపోయారు. ఇప్పటిలాగా అప్పుడు కూడా భూమి, రిజర్వేషన్లే కలహ కారణం. ఇప్పుడు వీరి మధ్య కలహాల విశాలతకు, ఉధృతకు కారణం విదేశాల నుండి ఎన్నో చట్టవిరుద్ధ మార్గాలద్వారా వేల కోట్ల రూపాయలు పొందుతూ, పోటీలు పడుతూ, వందలాది వివిధ తెగలకు చెందిన క్రిస్టియన్ ముఠాల మతమార్పిడి వాణిజ్యమే. మత మార్పిడి చేయడం వీరి హక్కు అయితే, తమ మత రక్షణ హక్కు హిందువులకు ఉండకూడదా? విద్యాలయాల ద్వారా, వైద్య సేవల ద్వారా మతమార్పిడులు చేస్తుంటే; ఆ సదుపాయాల కల్పన ద్వారా హిందువులు తమ మతస్థులను తమ మతాన్ని కాపాడుకోకూడదా? విదేశీయులైన స్టేన్స్ కుటుంబానికి ఉన్న మతప్రచార, మతమార్పిడి స్వేచ్ఛ, హిందువులైన భారతీయులకు ఉండరాదా? కళ్ళు ఉన్నా చూడదలచని వారికి, చదువగల్గినా చదువవద్దనే వారికి, హిందూ సంస్థలు ఆదివాసి, వనవాసి, హరిజన సదుపాయాలలో చేస్తున్న సేవలు కన్పించవు. ఈ హిందూ స్వచ్ఛంధ సంస్థలు చేస్తున్న సేవలు కాక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్.సి; ఎస్.టిల సంక్షేమం కోసం లక్షల కోట్లు, పన్నుల ద్వారా సంగ్రహించి విద్యకు, వసతికి, ఇటీవల వైద్యం (ఉదా: ఆరోగ్యశ్రీ) కోసం కూడా వినియోగిస్తున్నాయి. ఈ వాస్తవాలను విస్మరించి కేవలం మతమార్పిడి ఏ అంత్య, అసలైన లక్ష్యంతో " సేవా" వ్యాపారం చేస్తున్న మిషనరీలను శ్లాఘనీయంగా వర్ణించడం సత్యాన్వేషకులకు తగదు. ప్రస్తుతం భారతదేశంలో హిందూ మత ద్వేషుల యొక్క దుష్టచతుష్టయ మైత్రి మనకు కన్పిస్తోంది. అమానుష రాజకీయ సైద్ధాంతికులు; తమ మతమే భగవంతునిదని తక్కినవి సైతానువని, ఇతర మతస్థులను నరకం నుండి మతం మార్చి వారిని రక్షించే బాధ్యత మా దేవుడు మాకు అప్పచెప్పారనే మత ప్రచారకులు, మార్పిడి వ్యాపారస్థులూ, కేవలం రంగు, రక్తం మాత్రం భారతీయం; తలపులు, వలపులు, వసతులు అభారతీయ, పాశ్చాత్య సంస్కృతిని వరించి, తరించదలచేవారు ఈ దుష్టచతుష్టయ స్నేహితులు. అవాస్తవాలు, అర్ధసత్యాలు గొబ్బెల్స్, స్టాలిన్‌ల రీతిలో ప్రసారం, ప్రచారం చేయడం వీరి విద్య. మహామేధావి, సంఘసంస్కర్త, సత్యాన్వేషి, దీక్షాదక్షసంపన్నుడైన డా॥భీమ్‌రావ్ అంబేద్కర్‌గారు, దళితులను ఇస్లాంను గాని, క్రైస్తవాన్ని పుచ్చుకోవద్దని ఈ భారతదేశ సముద్భవమైన బౌద్ధాన్నే స్వీకరించమని ఎందుకు ఉద్బోధించారో తెలుసుకుంటే, తెలియని వారికి చెబితే హిందూ - హైందవేతరుల మధ్య మత కలహాలు ఎందుకు వస్తున్నాయో అర్థమవుతుంది.

తుదిగా పవిత్ర బైబిల్, న్యూ టెస్టమెంట్ ల్యూక్ యొక్క గాస్పెల్ (Gos-pel) 12వ అధ్యాయంలోని ఈ క్రింది సువార్తలలో ఎంత సత్యం ఉన్నదో, కంధామల్ జిల్లాలోని మత కలహాలు మనకు తెలియపరచవా?

51: "నేను ఈ భూమిపై శాంతిని ప్రసాదించుటకు వచ్చానని అనుకుంటున్నారా? కానేకాదని నొక్కి చెపుతున్నాను. విభజన కోసం వచ్చాను".

52: ''ఇప్పటి నుండి ఒకే4 గృహంలోని ఐదుగురు విభజింపబడతారు. ముగ్గురు ఇద్దరికి వ్యతిరేకంగా, ఇద్దరు ముగ్గురికి వ్యతిరేకంగా".

53: "తండ్రి పుత్రుల నుండి విభజింపబడతాడు; పుత్రుడు తండ్రికి వ్యతిరేకి అవుతాడు; తల్లి కూతిరికి వ్యతిరేకంగానూ; కూతురు తల్లికి వ్యతిరేకంగాను తయారవుతారు".

మిషనరీలు విచ్చలవిడిగా మత మార్పిడి వ్యాపారం, ఉద్యమం చేపట్టడం మూలాన, గృహంలో, గృహాల మధ్య, కుటుంబాల మధ్య, సమాజంలో ఘర్షణలు జరుగుతూ ఉండుట క్రీస్తు సత్యవాణి నిజ లక్ష్యం బయల్పడుతోంది.